

జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయం



సిర్పూర్ పేపర్ మిల్లు ముఖ ద్వారం




జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల



జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవనం



చింతలమానేపల్లి మండలంలోని గూడెం వద్ద నిర్మించిన అంతర్రాష్ట్ర వంతెన

# పదేండ్ల ప్రగతి..



కాగజ్‌నగర్‌లోని కేజీబీవీ పాఠశాల

- అభివృద్ధిలో ఆదర్శంగా నిలుస్తున్న జిల్లా..
- గ్రామాలు, పట్టణాల ప్రగతికి భారీగా నిధులు

గడిచిన పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ పథకాలు ప్రజల మనసులు దోచుకున్నాయి. లబ్ధిదారులకు నేరుగా లాభాన్ని కలిగించాయి. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనతోపాటు, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ గ్రామీణ ప్రాంతాల ప్రజల జీవన ప్రమాణాల్లో మార్పులు తేవడంతో పాటు, వారి ఆర్థిక స్థితిగతుల్లో గణనీయమైన మార్పులు తీసుకువచ్చింది. ఆదాయ వనరులను అభివృద్ధి చేయడంతోపాటు ఇంటింటా సంక్షేమాన్ని అందించింది. తొమ్మిదేళ్ల కాలంలో జిల్లాలో ప్రభుత్వ పథకాలను పొందని ఇల్లులేదంటే అతిశయోక్తి కాదు. కేసీఆర్ పాలనలో గడపగడపకూ సంక్షేమ పథకాలు చేరాయి. రోడ్లు, వంతెనలు, పాఠశాల భవనాల నిర్మాణాలతో పాటు, సంక్షేమ పథకాలను ప్రభుత్వం సమానంగా కొనసాగించింది. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాల, జోడేఘాట్ అభివృద్ధి, సిర్పూర్ నియోజకవర్గంలో ఎస్పీఎం తిరిగి ప్రారంభం కావడంతో వేలాది మంది కార్మికులకు ఉపాధి కలిగింది. కాగజ్‌నగర్ పట్టణంలో వ్యాపార, వాణిజ్యాలు బాగాపెరిగాయి. ప్రాణహితపై రూ.65 కోట్లతో వంతె నిర్మాణంతో మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, మధ్య ప్రదేశ్‌తో మావన సంబంధాలతో పాటు వ్యాపారాలు పెరిగాయి. రూ.75 కోట్లతో వార్ధాపై మరో భారీ వంతెన నిర్మాణం చేపడుతుండడంతో సిర్పూర్ నియోజకవర్గంతోపాటు, ఆసిఫాబాద్ జిల్లా వేగంగా అభివృద్ధి చెందే అస్కారం ఏర్పడింది.

- కుమ్రం భీం ఆసిఫాబాద్, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ)

జోడేఘాట్‌లో కుమ్రం భీం స్మారక చిహ్నం





కాగజ్‌గర్‌లో నిర్మించిన 30 పడకల దవాఖాన



జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన డివైడర్లు



జోడేఘాట్‌కు వేసిన రెండు వరుసల రహదారి



సిర్పూర్ (టీ) మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బుద్ధ విగ్రహం



ప్రాణహితపై రూ.65 కోట్లతో నిర్మించిన వంతెన